# Telephone conversation between Prime Minister and Prime Minister of Mauritius

May 23, 2020

# ప్రధానమంత్రి మరియు మారిషస్ ప్రధానమంత్రి మధ్య టెలిఫోన్ సంభాషణ

మే 23, 2020

ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఈ రోజు మారిషస్ ప్రధానమంత్రి హిజ్ ఎక్సలెన్సీ ప్రవింద్ జుగ్నాత తో టెలిఫోన్‌లో సంభాషించారు.

అమ్ఫాన్ తుఫాను వల్ల భారతదేశంలో జరిగిన నష్టాలకు ప్రధాని జుగ్నాత్ సంతాపం తెలిపారు. 'ఆపరేషన్ సాగర్'లో భాగంగా భారతీయ నావికాదళ ఓడ' కేసరి'ని మందుల సరుకుతో, 14 మంది సభ్యుల వైద్య బృందంతో మారిషస్‌కు పంపి మారిషస్ ఆరోగ్య అధికారులు COVID -19 మహమ్మారిపై పోరాడటానికి సహాయం చేసినందుకు ఆయన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

భారతదేశం మరియు మారిషస్ యొక్క ప్రజల మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాలను ప్రధాని గుర్తుచేసుకున్నారు మరియు ఈ సంక్షోభ సమయంలో భారతదేశం తన స్నేహితులకు మద్దతు ఇవ్వడం తమ విధిగా భావిస్తుందని అయన అన్నారు.

ప్రధానమంత్రి జుగ్నాత్ నాయకత్వంలో మారిషస్ సిద్దంచేసిన సమర్థవంతమైన COVID-19 ప్రతిస్పందనకు ప్రధాని ప్రశంసలను తెలియజేశారు, దీని ఫలితంగా చాలా వారాలుగా కొత్త కేసులు నమోదుకాలేదని, మారిషస్ దాని యొక్క ఉత్తమ పద్ధతులను చిత్రీకరించి ఇతర దేశాలకు, ముఖ్యంగా ద్వీప దేశాలకు అందిస్తే ఇలాంటి ఆరోగ్య సంక్షోభాలను ఎదుర్కోవడంలో సహాయపడుతుందని అయన సలహా ఇచ్చారు.

మారిషస్ యొక్క ఆర్థిక రంగ తోడ్పాటుకు మరియు మారిషన్ యువతకు ఆయుర్వేద ఔషధ అధ్యయనం చేయటానికి వీలు కల్పించే చర్యలతో సహా వివిధ రంగాలలో సహకారాన్ని పెంచడంపై ఇరుమురు నాయకులు చర్చించారు.

మారిషస్ ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం మరియు ఇరు దేశాల మధ్య ప్రత్యేకమైన సంబంధాల కొనసాగింపునకు ప్రధాని తన శుభాకాంక్షలు తెలిపారు.

**క్రొత్త ఢిల్లీ**
**మే 23, 2020**

**DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.**